**కథ**

# అనుబంధాలు

గేటు చప్పుడుకు తలెత్తి చూసేడు రామచంద్రం. గేటు దగ్గర నిలుచుని నవ్వుతూ చూస్తున్నాడు పోస్ట్‌మేన్.

''సార్! ఉత్తరం!''

మెల్లగా వెళ్లేడు రామచంద్రం. వయసు మీద పడటంతో చురుకుదనంతో పాటు శరీరంలో మందకొడిదనం ఆవహించిందీ మధ్య. ఇంతకు పూర్వం అయితే ఉత్తరాలు, కవర్లు అనగానే హుషారుగా లేచి పరిగెత్తేవాడు.

ప్ఫ్! ఏంటో ఈ శరీరం? నిట్టూర్చాడు...

ఉత్తరం అందుకుని అటూ-ఇటూ ఒకసారి తిరగేసాడు. చిన్న అక్షరాలైన గుండ్రంగా ఉన్నాయి. అందంగా రాసి ఉన్న ఉత్తరాలు చదువుతుంటే విసుగు-చిరాకుల్లాంటివి దరిచేరవంటారు కొందరు.

నిజమే! అప్పుడప్పుడు ఈ జీవితంలో కొన్ని నిమిషాల పాటైనా ఆనందం అంటూ అనుభవిస్తున్నాడంటే చక్కగా రాయబడే ఉత్తరాలు, వాటిలో తన పితృభక్తిని, విశ్వాసాన్ని, గౌరవాన్ని, రంగరించి రాసిన తన బిడ్డ శేఖర్ మనసే కారణం.

ఉత్తరం చదవటం ప్రారంభించాడతను.

''గౌరవనీయులైన నాన్నగార్కి.... మీ కుమారుడు శేఖర్, మీ కోడలు సుప్రజ పాదనమస్కారం చేస్తూ వ్రాయునది.

...మనిషి మనసు మెత్తని. అది ప్రేమకు- మమకారానికి స్పందిస్తుంది, మంచులాగా కరుగుతుంది అని పెద్దలంటారు. అది ఎవరిని చూశాక అలా అన్నారో గానీ, మీ నిర్ణయాలను చూస్తుంటే మీ మనసు ఎంత కఠినమో అర్థంగాక మానదు. ఇలా రాస్తున్నందుకు క్షమించండి. మీరంటే మా ఇరువురికిగల గౌరవం మాచే ఇలా రాయిస్తోంది.

మీ మనసు ఇక మారదా నాన్నగారూ?

ఇంకా ఎంతకాలం ఇలా ఒంటరిగా అక్కడ ఉండాలని భావిస్తున్నారు?

పెద్దలైన మీ ఆశీర్వాదంతో, మీ ఉనికితో హాయిగా ఉండాలని మేము కోరుకోవటంలో తప్పుందా నాన్నగారూ?

ఆర్నెల్లు అయ్యింది మీరు రిటైరయి. కానీ అప్పట్నించీ, అక్కడ ఒంటరిగా వుండొద్దని, వచ్చెయ్యమని రాస్తూనే వున్నాము. కానీ ఎందుకు మీ మనసు కఠిన పాషాణం చేసుకున్నారు

దయచేసి, గతంలో ఎన్నడైనా ఏ పరిస్థితుల్లోనైనా, మేము మీ మనసు నొప్పించి మీ పట్ల తప్పుగా ప్రవర్తించి వున్నట్లయితే మమ్మల్ని క్షమించండి.

ఈ ఉత్తరం చూశాకయినా మీరు మా వద్దకు వస్తారని మా ఆశ.

మా ఆశ తీరుస్తారు కదూ?

మీ రాకకై ఎదురు చూసే మీ శేఖర్, సుప్రజలు.''

ఉత్తరం పూర్తయ్యింది.

రామచంద్రం కనుకొలకుల నుంచి కన్నీటి బిందువులు బయటికి వచ్చాయి. కళ్ళనిండా నీళ్ళు నిండిపోవటంతో మసక మసకగా కన్పిస్తున్నాయి కళ్ళు. మసకబారిన కళ్ళను టవల్‌తో తుడుచుకుని, ఏదో ఆలోచిస్తున్న వాడల్లా మళ్లీ గేటు చప్పుడుకు ఉలిక్కిపడి అటు చూసాడు. తన ప్రాణమిత్రుడు సూర్యనారాయణ కన్పించేడు.

''అరే... సూరీ! నువ్వా? ఎప్పుడొచ్చావు? కనీసం ఒక్క కార్డు ముక్కయినా రాసుండాల్సింది కదా? నీకోసం బస్టాప్‌కు వచ్చుండే వాడిని..?''

ఆప్యాయంగా పలికింది రామచంద్రం స్వరం.

నిమిషం పాటు సూర్యనారాయణ మరేం అనలేదు. ఆనక తేరుకుని అన్నాడు-

''ఈవేళ ఉదయాన్నే అనుకోకుండా యిక్కడకు రావాల్సి వచ్చిందిరా. అమ్మాయికి కాస్త నలతగా వుందని మా అల్లుడు ఉత్తరం రాశారు. అందుకనే వచ్చేసాను... అవునూ... చేతిలో ఆ ఉత్తరం ఏమిటి? ఎవర్రాసేర్రా?'' ప్రశ్నించేడు సూర్యనారాయణ.

చిన్న చిరునవ్వు అతని పెదాలపై నర్తించింది.

''అబ్బాయి, కోడలు రాసేర్రా! అక్కడికి వచ్చేయమంటూన్నారెప్పటి నుంచో..కానీ నాకే వెళ్ళబుద్ధి కావటంలేదు. వాళ్ళిద్దరి మధ్య పానకంలో పుడకలాగా మనమెందుకూ అనిపిస్తుంది. కన్న ఊరినీ, ఉన్న ఇంటినీ విడిచి దూరంగా మనది కాని పరాయి దేశంలో పరాయి దేశస్తుడిగా బ్రతకడం నాకిష్టం లేదురా! అందుకే వెళ్ళలేదు. పోనీ... ఈ ఉత్తరాన్ని చదివి నీ అభిప్రాయాన్ని చెప్పు!'' అన్నాడు రామచంద్రం తన చేతిలోని ఉత్తరాన్ని స్నేహితుడికి అందిస్తూ.

ఆ ఉత్తరాన్ని అందుకున్నాడు సూర్యనారాయణ. గబగబా చదివేశాడు. అతని కళ్ళు ఆర్ద్రతతో చెమరించాయి.

''...చిన్నతనాన్నే నీ బిడ్డకు తల్లి దూరమయ్యింది. నువ్వు ఒంటరితనం కోరుకున్నా ఆ బిడ్డకది బాధాకరమైనది కాదా! అయినా వాడు నిన్నెక్కడికో రమ్మనలేదు కదా! తన దగ్గరకు రమ్మని కోరుతున్నారు వాళ్ళు'' చెప్పడం ఆపి రామచంద్రం వంక చూసేడు సూర్యనారాయణ.

ఎటో చూస్తున్నాడు రామచంద్రం. ఆ క్షణంలో అతనికి తన భార్య గుర్తొచ్చింది. ఆమెతో తను గడిపిన అనురాగమయమైన రోజులు గుర్తొచ్చాయి.

బాధతో హృదయం బరువెక్కింది.

''కన్న తండ్రిని కదా! నాకు మాట మాత్రమైనా చెప్పకుండా తనకు నచ్చిన అమ్మాయిని వివాహం చేసుకుని వెంటనే ఆస్ట్రేలియా వెళ్ళిపోవాలని నిర్ణయం తీసుకోవటం సబబే... కానీ..

ఇక్కడ పుట్టి, ఇక్కడే పెరిగి, ఈ ఊరితోనూ, ఊరి ప్రజలతోనూ, ఎంతో అనుబంధాన్ని పెంచుకున్న నన్ను వచ్చెయ్యమనడం ఓ విధంగా బాధాకరం. అయినా వాడికీ- నాకూ దూరం ఏమిట్రా?

ఈ పేగుబంధం తెంచుకుంటే తెగిపోయేది కాదు. వాడెప్పుడూ ఈ గుండెల్లో కదలాడుతూనే ఉంటాడు.''

రామచంద్రం కనుకొలనుల్లో నీళ్లు చిప్పిల్లేయి మళ్లీ. మాట బొంగురుబోయిందా క్షణంలో. సూర్యనారాయణకు ఈ వాతావరణం బాధనిపించినా- యిక్కడేదో విషయాన్ని తను చెప్పక తప్పదనిపించింది మనసులో.

స్నేహితుడి వంక చూసేడు.

''నాకో ఆలోచన వస్తోందిరా రామచంద్రం'' అన్నాడు.

ఆలోచన అన్న మాట విన్న వెంటనే స్నేహితుడి వంక చూసేడు రామచంద్రం.

సూర్యనారాయణలో కూడా ఏదో స్థిరమైన భావం గోచరిస్తోంది. ప్రాణమిత్రుడి బాధను, తన బాధగా భావించుకుంటూ తపించే వాళ్ళు ఏ కొందరో వుంటారు. ఆ కొందరిలో సూర్యనారాయణ ఒకడు.

''నా ఆలోచన ఎంత వరకూ సబబో అన్నది ఆలోచిద్దాం. ముందు మీ వాడికో టెలిగ్రామ్ పంపిద్దాం. ఒంట్లో కాస్త నలతగా వుంది. పైగా నిన్ను, కోడల్ని చూడాలని వుంది. కనక వెంటనే బయల్దేరిరా! అంటూ పంపిద్దాం. దాన్ని అందుకుని వాడేం చేస్తాడో చూద్దాం!'' అన్నాడు సూర్యనారాయణ.

స్నేహితుడి సలహా కొంత యిబ్బంది కలిగిస్తున్న

ప్పటికీ సబబుగా వుంది లేకుంటే పెళ్ళయిన వెంటనే పెళ్ళాన్ని తీసుకుని ఉ గమంటూ దూరదేశానికి పోయినవాడు ఈ నాలు లో యింతవరకూ కనీసం ఒకసారైనా తన తండ్రి లా వున్నాడో చూడ్డానికైనా రాలేదు. ఉత్తరాలు నడు తున్నా, కన్న పేగు ఎదురుప డితే కలిగే ఆ ఆనందం మృతతుల్యం కాదూ!

రామచంద్రం మన లో ఒక నిర్ణయం చోటు చేసుకుంది.

''సరేరా! రేపే ఒక టెలిగ్రామ్ యిద్దాం. నువ్వు చెప్పినట్లుగా రాకేం చేస్తా ? అనుబంధాలు-అనురాగాలు మధ్య దూరాలు, రాలు చోటు చేసుకోలేవు. తండ్రి కావాలనుకునే కొ క్కి ఈ పరిస్థితి అగ్ని పరీక్షలాంటిది. చూద్దాం. డెలా స్పందిస్తాడో?''

తన నిర్ణయాన్ని ర్యనారాయణకు వివరించేడు. ఆనందంగా స్నేహి డి వంక చూస్తుండిపోయేడతను.

★ ★ ★

ఆ ఉదయాన్నే, ి వరండాలో కూర్చుని పేపరు చూస్తున్న రామ ంద్రానికి దూరంగా ఎవరో వస్తున్నట్లు కనిపించింది. తేరిపార చూసాడు. ఇంకెవరు సూర్యనారాయణే అతని నడకలో నిన్నటి ఉత్సాహం లేదు. ముఖం మునుపటి ఆనందమూ లేదు. దగ్గరగా రాగానే కూ ర్చోమన్నాడు.

కూర్చున్నాడు సూర్య నారాయణ.

''ఏం అలా వున్నా ? ఏం జరిగిందిరా?'' ప్రశ్నించేడు రామచంద్రం ఆమాత్రం చిన్న ప్రశ్నకే కదిలిపోయేడు సూర్యనా యణ.

గుండెనిండా బరువు దాగి వున్న బాధను, ఆవేదనను, స్నేహితుడి ముం దించుకోవాలని వచ్చేడు.

''రామచంద్రం!'' అంటూ బావురుమని ఏడుస్తూ స్నేహితుడి భు లపై వాలిపోయేడు.

''అసలేం జరిగింది? మళ్ళీ ప్రశ్నించేడు రామచంద్రం.

నోటి వెంట మాటలు రాకపోయినా బలవంతంగా చెప్పసాగేడు సూర్యనారా ణ.

''అమ్మాయికి నలతగా ఉందని పరామర్శించాలని వస్తే అల్లుడేమో మీకు ఒ మ్మాయే గదా! ఎలాగూ వస్తారు ఈ పేపర్లపై సం కాలు చేయండి. అంటూ ఏవో పేపర్లు నా చేతికిచ్చి లవంతంగా నాచేత సంతకాలు పెట్టించుకున్నారు'' ంటూ ఆగేడు సూర్యనారాయణ.

''అంటే? ఆ పేపర్లు ఆస్తికి సంబంధించినవే అయివుంటాయి?'' సా చనగా అన్నాడు రామచంద్రం.

''కావచ్చు. అవేమీ మనించే స్థితిలో నేను లేను.''

''ఎలాగూ నీ తదనం ం నీ ఆస్తంతా ఆ పిల్లదే కదా? ఇప్పుడు తొందరేం వచ్చింది?'' ప్రశ్నించేడు రామచంద్రం తిరిగి.





''అతను చేస్తున్నది ప్రయివేటు కంపెనీలో కదా! అదిప్పుడు మూతపడిందట! పని చేసే వాళ్ళందర్నీ తొలగించేస్తున్నారు. అందుకని తనే ఏదైనా వ్యాపారం చేసుకుంటాట్ట. ముందుగా డబ్బు యిమ్మన్నాడు. లేదనే సరికి, యిదిగో యిలా ఈ తోవలోకి వచ్చాడు. అంతేకాదు సాయంత్రం తిరిగి వెళ్ళడానికి బస్సు ఎన్ని గంటలకో చెప్పి, టికెట్టు కొని పట్టుకొచ్చి నా చేతిలో పెట్టాడు'' అన్నాడు సూర్యనారాయణ.

పరిస్థితి ఈసారి పూర్తిగా అర్థమైంది రామచంద్రానికి. కళ్ళెత్తి చురుగ్గా స్నేహితుడి వంక చూసేడు. ఆ సమయంలో అతన్ని తాను ఆదుకోవాల్సి వుంది. తనను అతను ఆదుకోవాల్సి వుంది. చిన్నప్పటి నుంచి ఒకరినొకరు అర్థం చేసుకుని ఒకరి బాధను మరొకరు పంచుకోవటమే వారి స్నేహానికి బలమైన పునాది వేసింది. ఇద్దరూ ప్రాణస్నేహితులు కావడమే అందుకు కారణం.

కన్నకొడుకు దూరాలు పట్టిపోయి, తను ఒంటరివాడైనట్లు, కన్నకూతురు అత్యాశతో భర్తతో ఏకమై కన్నతండ్రి ఆస్తిపాస్తుల్ని రాయించుకుని, వీధిలోకి నెట్టేసింది. ఇప్పుడతను మరోలా ఒంటరివాడైపోయేడు.

''దీనికి పరిష్కారం?!''

ఆలోచిస్తున్న రామచంద్రానికి కాసేపటికి ఓ ఆలోచన స్ఫురించింది.

తలెత్తి సూర్యనారాయణ వంక చూసాడు.

''ఒరే... మా వాడికి ఇక ఏ టెలిగ్రామూ యివ్వను. ఉత్తరమూ రాయదల్చుకోలేదు. ఇదిగో ఈ క్షణం నుంచీ నువ్వు, నేను, ఆప్తమిత్రులం. అన్నదమ్ములం. ఒంటరిగాళ్ళమైపోయిన వ్యక్తులం. రేపో, మాపో రాలిపోయే పండుటాకులం. కనుక మనిద్దరం ఈ శరీరాల్లోంచి ప్రాణవాయువులు ఆ పరమాత్మలో లీనమయ్యేదాకా యిక్కడే బ్రతుకుదాం! ఏవంటావ్? సరేనా?'' ప్రశ్నించేడు రామచంద్రం, ఆయోమయంగా చూస్తున్న సూర్యనారాయణ భుజాలు పట్టుకుని.

ఆ క్షణంలో...

ఆ ఇరువురి హృదయాలు రెండూ ఎంతో తేలికపడి వున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవిస్తున్న మానసిక సంక్షోభం నుంచి బయల్పడి స్వేచ్ఛగా విహరించాలని యోచిస్తున్నాయి.

ఆ ఇరువురి మిత్రుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకిక ఏ కొరతా లేదు. ★

శ్రీపద్మ